బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమాచెక్కు అందిస్తున్న మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జూన్ 13 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందిన పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన పార్టీ కార్యకర్త బొడ్డు సైదులు కుటుంబానికి పార్టీ బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అధినేత కేసీఆర్ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, సీనియర్ నాయకులు తక్కెళ్లపల్లి ప్రభాకర్ రావు, రావిరాల మల్లయ్య, నడికుడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్, కౌన్సిలర్లు రాచకొండ సునీల్, పోతుల రవీందర్, పల్లె విజయ్, చౌగోని లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

● డీఎంహెచ్ఓ కల్యాణ చక్రవర్తి

దామరచర్ల పీహెచ్‌సీలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కల్యాణచక్రవర్తి

దామరచర్ల, జూన్ 13 : వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ కల్యాణచక్రవర్తి ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో క్షయ, క్యాన్సర్, లివర్, కరోన వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి నిత్యం వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే క్యాంపునకు స్త్రీలు హాజరయ్యేలా చూడాలన్నారు. రక్తనమూనాలు సేకరించి వాటి ఫలితాలను వెంటనే అందజేయాలన్నారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసారవి, మండల వైద్యాధికారి నాగేశ్వర్‌రావు ఉన్నారు.

సుధాకర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాజీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ, జూన్ 13 : మాడ్గులపల్లి మండలంలోని సీత్యాతండా గ్రామ మాజీ సర్పంచ్ వాంకుడోతు సుధాకర్ అనారోగ్యంతో మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం ఆస్పత్రికి వెళ్లి సుధాకర్‌ను పరామర్శించారు. సుధాకర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి ఉన్నారు.



ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘాల నాయకులు

రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ధర్నా

నకిరేకల్, జూన్ 13 : స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితి పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ వికాస్ బ్యాంక్, ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పంట పెట్టుబడి కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకులు రుణాలు ఇవ్వక పోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా బ్యాంక్ మేనేజర్లకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండలాధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, కార్యదర్శి వెంకటయ్య, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, ప్రకాశ్‌రావు, మండల ఉపాధ్యక్షురాలు గుడిసె స్వరూప, పరమప్ప లక్ష్మణరావు, రాచకొండ వెంకట్ గౌడ్, వెంకటేశ్వర్లు, భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సర్టిఫికెట్ పోయినది
★ఆదిమళ్ళ రూన్సీ, D/o. ఆదిమళ్ళ శంకరయ్య, R/o. హైదలాపురం, మం. కనగల్, జిల్లా: నల్లగొండ. అను నేను నల్లగొండలోని చైతన్యపురి కాలనీ నుండి ఆటోలో ప్రయాణిస్తుండగా నా యొక్క ఇంటర్ మీడియట్ మెమో (No. 2350202536) పోయినది. దొరికిన వారు సంప్ర: 9346140103.
NLG-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

● విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ

నార్కట్‌పల్లి : విద్యార్థినులకు యూనిఫామ్ అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి/చిట్యాల, జూన్ 13 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్యాల జడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతున్నదని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదుగాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కూకుట్ల నర్సింహ, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, నాయకులు బత్తుల ఊషయ్య, స్రవంతి, సట్టు సత్తయ్య, గడుసు శశిధర్‌రెడ్డి, నేతగాని కృష్ణయ్య, వేముల నర్సింహ, సత్తయ్య, అచ్చాలు, భరత్, కన్నెబోయిన సైదులు చిట్యాలలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ఎస్‌పీ విజయలక్ష్మి, ఎంఈఓ నర్సింహ, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, బాదం భిక్షపతి, స్లీవమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అండాలు, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, నాయకుడు నర్రా మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.27లక్షల రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో కట్టంగూర్, నకిరేకల్ ఎంపీపీలు జెల్లా ముత్తి లింగయ్య. బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, డీఈ శైలజ, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఈఓ మేక నాగయ్య, ఏఈ వెంకటనర్సయ్య, హెచ్ఎంలు అంబటి అంజయ్య, ఇందిరాదేవి, ఎంపీటీసీ మాద యాదగిరి, నాయకులు పెద్ది సుక్కయ్య, యాదగిరి, చెరుకు యాదగిరి, గడుసు శంకర్‌రెడ్డి, మిట్టపల్లి శివ, మాద లింగస్వామి, చెరుకు సైదులు, మర్రి రాజు, ఐతగోని నర్సింహ, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి స్వామి, కొంపెల్లి యాదయ్య పాల్గొన్నారు.

గోపలాయపల్లి యూపీఎస్‌లో ..

నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం హెచ్ఎం వెంకట నాగదుర్గ యూనిఫాం పంపిణీ చేశారు. విద్యాకమిటీ చైర్‌పర్సన్ యాట అంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను ఆయన పంపిణీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్, ఎంఈఓ తరి రాము, గడ్డం సాగర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్ పెంచాలి : ఎంపీపీ

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్ మెంట్ పెంచి, వాటిని బలోపేతం చేయాలని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు కోరారు. గురువారం మండలంలోని చందుపట్ల, మర్రూర్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ ఫరీద్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, గాదగోని కొండయ్య, వీరార్జున్‌రెడ్డి, మర్రూర్ మాజీ సర్పంచి వలిశెట్టి స్వప్నా శ్యాంసుందర్, మాజీ ఎంపీటీసీ పుట్ట సత్యనారాయణ, మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్) : విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నకిరేకల్ : చందుపట్ల పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి

బీసీ హాస్టళ్లలో ప్రవేశానికి దరఖాస్తులు

నకిరేకల్, జూన్ 13 : నకిరేకల్‌లోని బీసీ బాలుర, బాలికల, కళాశాల బాలికల హాస్టళ్లలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయా సంక్షేమ వసతి గృహాల అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర, బాలికల హాస్టల్‌లో ప్రవేశానికి 3 నుంచి10వ తరగతి వరకూ చదివే విద్యార్థులు, కళాశాల హాస్టల్‌లో ప్రవేశానికి కళాశాలల్లో చదివే విద్యార్థినులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాల బీసీ బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి పి. గామయ్య, సెల్ నంబర్: 9490034502, బాలికల హాస్టల్ సంక్షేమ అధికారి జి.లక్ష్మి సెల్ నంబర్ : 9908278985ను సంప్రదించాలని కోరారు.

15న విజేత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

మిర్యాలగూడ, జూన్ 13: ఈ నెల 15న పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లింగ్ ఆఫ్ రియాక్టర్, సెంట్రిఫ్యూజ్, డ్రైయర్స్, పౌడర్ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెట్‌లో ఉద్యోగాలు ఉన్నాయని, 26 ఏండ్లలోపు వయస్సు కలిగి 2020 నుంచి 2024 లోపు బీఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. దాంతో పాటు టెక్నికల్ ట్రైనీ, సెల్ఫ్ డ్రైవెన్ టీమ్స్‌లో 20 ఏండ్ల వయస్సు కలిగి 60 శాతం మార్కులతో పదో తరగతి, ఇంటర్మీడియట్ పాసైన మగవారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు బయోడేటా, విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 7993319545 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పీఎన్ఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు నాగేందర్ మృతి

నాగేందర్ (ఫైల్)

వేములపల్లి, జూన్ 13: ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు జెర్రి పోతుల నాగేందర్ (52) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మొల్క పట్నం గ్రామానికి చెందిన నాగేందర్ ప్రజా నాట్యమండలిలో కళాకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళాకారులు, వివిధ పార్టీల నాయకులు నాగేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

16న సీపీఎం కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

నీలగిరి, జూన్ 13 : నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజావైద్యశాల, ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 16న స్థానిక సీపీఎం కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంవీఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉదయం 7 నుంచి 11 గంటల వరకు వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జబ్బులు ఉన్నవారు రెండు రోజులు ముందుగానే సంబంధిత టెస్టులు చేయించుకొని, ప్రస్తుతం వాడే మందులకు సంబంధించిన స్లిప్పులు, గతంలోని రిపోర్ట్‌లు తీసుకొని రావాలని సూచించారు. శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9490098311 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పిచ్చికుక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలు

దామరచర్ల, జూన్ 13: మండల కేంద్రంలో బుధవారం రాత్రి పిచ్చికుక్క కరువడంతో ఎనిమిది మంది గాయపడ్డారు. దామరచర్లలోని ఎర్రనాము కాలనీలో పిచ్చికుక్క వీధుల్లో తిరుగుతూ ఆరుబయట ఉన్న ఆరుగురు మహిళలు, ఇద్దరు వ్యక్తులపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చింది. గాయపడ్డ వారికి స్థానిక పీహెచ్‌సీలో చికిత్స అందించారు.

ఎలికట్టె వాసికి పీహెచ్‌డీ

శ్వేత

చిట్యాల, జూన్ 13 : మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన శ్వేత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. శ్వేత ఓయూ ప్రొఫెసర్ పి. వెంకటయ్య నేతృత్వంలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో చేసిన పరిశోధనలకు యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ అందించింది.

చెర్వుగట్టు హుండీ ఆదాయం రూ. 57,13,100

నార్కట్‌పల్లి, జూన్ 13 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి హుండీల ఆదాయాన్ని గురువారం ఆలయ ప్రాగణంలో లెక్కించారు. గుట్ట కింద అమ్మవారి ఆలయ హుండీ నుంచి రూ. 11,38,720, గుట్టపైన స్వామివారి హుండీ నుంచి రూ.45,74,380 రాగా 78 రోజులకు మొత్తం రూ. 57,13,100 వచ్చినట్లు ఆలయ ఈఓ నవీన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె.మహేంద్రకుమార్, పరిశీలకురాలు ఎం. వెంకటలక్ష్మి, శ్రీదుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

పనులు సరిగ్గా చేసే వారికే టెండర్లు ఇవ్వాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూన్ 13 : సకాలంలో కాంట్రాక్టు పనులు పూర్తి చేసిన వారికే టెండర్లు అప్పగించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఆదేశించారు. బుధవారం దేవరకొండలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్డగోలుగా టెండర్లు వేసి పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో కాంట్రాక్టు పనులు చేసే వారు అడ్డగోలుగా గుంతలు తవ్వి రోడ్లను వేయకుండానే వదిలేస్తున్నారని, అలాంటి వారిని కూడా బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, బిక్కునాయక్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలంయాదవ్, నాయకులు ముక్కామల వెంకటయ్యగౌడ్, సిరందాసు కృష్ణయ్య, ఏడుపుల గోవిందుయాదవ్, మారుపాకుల సురేశ్ గౌడ్, యూనుస్, పాపానాయక్, హరికృష్ణ, రమేశ్, సుభాశ్ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని చనిపోయిన వానరాన్ని ముద్దాడుతూ లేపేందుకు ప్రయత్నిస్తున్న కోతులు

తల్లడిల్లిన వానరాలు

పెద్దవూర, జూన్13 : ప్రేమానురాగాలు మనుషులకే కాదు జంతువులకూ ఉంటాయని నిరూపించిన ఘటన గురువారం మండలంలోని బెట్టల తండా వద్ద చోటు చేసుకుంది. తండా సమీపంలో సాగర్- హైదరాబాద్ జాతీయ రహదారిపై మూడు కోతులు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక కోతి మృతి చెందింది. మిగిలిన రెండు కోతులు అక్కడికి వచ్చి చనిపోయి రోడ్డుపై పడి ఉన్న వానరాన్ని కదిలించి లేపేందుకు ఎంతో ప్రయత్నించాయి. దానిని ముద్దాడుతూ తట్టి లేపేందుకు యత్నించడం అక్కడున్న వారిని కలిచి వేసింది. కోతి కళేబరాన్ని తొలగించేందుకు స్థానికులు ప్రయత్నించినా వారిని దగ్గరకు రానివ్వకుండా అడ్డుకున్నాయి. ఎంత సేపటికీ రోడ్డుపై పడిన కోతిలో చలనం లేక పోవడంతో చివరకు కోతి కళేబరాన్ని ఈడ్చుకుంటూ రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లాయి.

పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించాలి

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, ఫరీదా

చిన్నారుల ఎత్తు కొలుస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

త్రిపురారం, జూన్ 13: పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి, వారికి తగిన పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఫరీదా అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. గురువారం మండలంలోని రాగడప, కుంకుడుచెట్టు తండా, పానుగోతుతండా, అంజనపల్లి, నీలాయగూడెం, త్రిపురారం, కాపువారిగూడెం, పలుగుతండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తును కొలిచి నమోదు చేశారు. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ఇవ్వాలని, బలహీనంగా ఉన్న వారికి మెడికల్ ఆఫీసర్‌తో పరీక్షలు నిర్వహించి జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్ఆర్సీకి రిఫర్ చేయాలన్నారు. కార్యక్రమంలో సునీత, విజయ, రజిని, విజయలక్ష్మి, రమణి, సంధ్య పాల్గొన్నారు.

పీఏపల్లి మండలంలో భగీరథ సర్వే

పీఏపల్లిలో సర్వే చేస్తున్న సిబ్బంది

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 13 : ప్రతి ఇంటికి భగీరథ జలాలు అందుతున్నాయా అనే విషయం తెలుసుకునేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేపడుతున్న సర్వే గురువారం పలు గ్రామాల్లో కొనసాగింది. భగీరథ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి నీళ్లు వస్తున్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు భగీరథ సాంకేతిక సహాయకుడు దశరథ తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు

గ్రామీణ వైద్యుల క్లినిక్‌లపై దాడులను నిలిపివేయాలి

● సీఎం రేవంత్‌రెడ్డికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వినతి

నీలగిరి, జూన్ 13 : నల్లగొండ జిల్లాలో గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సాలయాలపై జరుగుతున్న అక్రమ దాడులను నిలిపివేయించాలని కోరుతూ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ జీఓ ప్రకారం కమ్యూనిటీ పారామెడికల్ కోర్సు, జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శిక్షణ పూర్తి చేసి క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలైన తండాలు, గూడేలు, అవాస గ్రామాలు, మురికి వాడల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఐఎంఏకు సంబంధించిన, ఎన్ఎంసీ,హెచ్ఆర్‌డీఏ, టీఎస్ఎంసీ కౌన్సిల్ నుంచి విజిలెన్స్ అధికారులంటూ కొంత మంది గ్రామీణ వైద్యుల వద్దకు వచ్చి దాడుల చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. విచారణ పేరుతో మొబైల్స్ తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. దాడులను నిలిపివేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. దానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బి. శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి జి. నర్సింహారెడ్డి, కోశాధికారి సీహెచ్ బ్రహ్మచారి, సభ్యులు డీఎస్ఎన్ చారి, ఆమనగంటి కృష్ణారెడ్డి, పి. వెంకటేశ్వర్‌గౌడ్, ఎం. మదనాచారి, అమరోజు యాదగిరి పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న దశరథనాయక్, తిరుపతి నాయక్

క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

● బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్

మిర్యాలగూడ, జూన్ 13: యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదుగాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ధనావత్ తిరుపతి నాయక్ కోరారు. మండలంలోని జంకుతండాలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు గురువారం వారు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, సంఘం నాయకులు మక్లానాయక్, బిచ్యానాయక్, చినపాండు, మహేందర్, భగవాన్, మంగ్యానాయక్, మోతీలాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న పాండురంగారెడ్డి

త్రిపురారం, జూన్ 13: మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. మొదటి స్థానంలో బోయగూడెం జట్టు, రెండో స్థానంలో బాబుసాయిపేట నిలువగా విజేతలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో నాయకులు మండి వీరయ్య, చెదురుపల్లి నాగరాజు, యడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, గోపగాని నర్సయ్య, భరత్‌తేజ, లింగస్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి ఏపీఎంగా చంద్రశేఖర్

మాడ్గులపల్లి, జూన్ 13: మండల ఏపీఎంగా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం అనూక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. దేవరకొండ క్లస్టర్‌కు చెందిన చంద్రశేఖర్‌ను మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.